

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 355 | హైదరాబాద్ | గురువారం | 12-06-2025 | పేజీలు: 08




## నా పార్టీలో ఎవరూ గంజాయి, డ్రగ్స్ కానీ తీసుకోలేదు..

- వీడియో వదిలిన మంగ్లీ !

2



2

## సింగిల్‌గా కేసీఆర్.. విచారణలోనూ వ్యూహాలు!

# నేను ఉన్నంతవరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదు!



- కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదు
- కవిత చేసిందంతా 'అసెంబ్లీ రౌడీ' సినిమా తరహా డ్రామా
- తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- కేటీఆర్ చెప్పినట్టు కిషన్ రెడ్డి నడుచుకుంటున్నారు

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:

తాను అధికారంలో ఉన్నంతవరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని, రానివ్వనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులే తెలంగాణకు శత్రువులు అని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు, జనాల్లో చర్చ జరిగేందుకే కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ అంటూ హడావుడి చేశారన్నారు. కవిత చేసిందంతా 'అసెంబ్లీ రౌడీ' సినిమా తరహా డ్రామా అని విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నుంచి మంజూరు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కరోజు కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డు సహా అనేక ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... 'కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణకు శత్రువులు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా కొరివి దయ్యాలని గతంలోనే అన్నాను. ప్రజల దృష్టిని

మిగతా 2వ పేజీలో..



## రిపోర్ట్ వచ్చాక చర్యలు తప్పవు..

- ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలం: పొంగులేటి
- కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చాక చర్యలు తప్పవు
- ఎంత పెద్దవాళ్లు ఉన్నా చట్టపరమైన చర్యలు ఉంటాయి
- జాతిపితగా చెప్పకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చింది


2

## తెలీదు, గుర్తులేదు, మర్చిపోయా..

- సిట్ విచారణలో ప్రభాకర్‌రావు సమాధానాలు!
- ముగిసిన ప్రభాకర్ రావు సిట్ విచారణ
- 9 గంటలు కొనసాగిన విచారణ
- ప్రభాకర్ రావుపై సిట్ ప్రశ్నల వర్షం
- జూన్ 14న మరోసారి విచారణకు ప్రభాకర్ రావు

2





2

## నేను బీఆర్ఎస్ పార్టీని వీడడానికి కారణం అదే!

- అప్పుడు కేసీఆర్ గొప్పలు చెప్పకుని ఇప్పుడు తప్పించుకుంటున్నారు
- కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదు
- మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణకు ఎక్కువ నిధులు


7

## కాళేశ్వరం కమిషన్ విచారణపై ఉత్కంఠ..!




- కాళేశ్వరం కమిషన్ కేసులో ఏసీబీ దూకుడు..
- ఓవైపు మాజీ సీఎం కేసీఆర్ విచారణ..
- మరోవైపు.. ఏసీబీ రైడ్స్..

7



## ప్రభుత్వ పాఠశాలలోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ..

- ఈ విద్యా సంవత్సరం నుంచే!
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ప్రభుత్వ పాఠశాలలోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ
- ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

7



2

## కాళేశ్వరంను చిల్లర రాజకీయాల కోసం వాడుతున్నారు..

- కేటీఆర్ బోల్డ్ కామెంట్స్..!

## సఖిలో భద్రత ఏది..?

- సూరారం సఖి కేంద్రంలో ఇద్దరు మైనర్ బాలికల అదృశ్యం
- మిస్సింగ్ పై పలు అనుమానాలు
- సెక్యూరిటీ సిబ్బంది సమన్వయ లోపం
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువు

6



# కాళేశ్వరంను చిల్లర రాజకీయాలకోసం వాడుతున్నారు..

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న దర్యాప్తు నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యల్లో ముఖ్యంగా కొన్ని కీలకాంశాలు చర్చనీయాంశమయ్యాయి. ఎంత వర్షం వచ్చినా, ఎంత వాటర్ ఫ్లో వచ్చినా కాళేశ్వరం తట్టుకుంది. అలాంటి ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు కావాలనే డామేజ్ చేసి ఉంటారు. నాకు అదే అనుమానం ఉంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ప్రజల ఉపయోగానికి నిర్మించిన ప్రాజెక్టును రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ వాడుకుంటుందని ఆరోపించారు. ఇరిగేషన్ విషయమై కేసీఆర్ కి ఉన్న అవగాహన ఏ నేతకీ లేదు. అలాంటి వ్యక్తిని కమీషన్ ముందు ప్రశ్నించడం అంటే హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడమే అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కేబినెట్ ఎలా పనిచేస్తుందో కూడా రేవంత్ రెడ్డికి తెలియదు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఫార్ములా ఈ రేసింగ్ వంటి అంశాలతో నాటకాలు ఆడుతున్నారు. నిజం నిలకడగా బయటపడుతుందని వ్యాఖ్యానించారు.

ఇక కమీషన్ విచారణపై స్పందిస్తూ.. కక్ష సాధింపే ఈ విచారణ వెనుక ఉంది. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలా చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు హరీశ్ రావు సమాధానాలతోనే షాక్ అయ్యారు. వాళ్ల ఫీజ్‌లు ఎగిరిపోయాయని అన్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయ నేతల పరస్పర విమర్శలు మరింత వేడి పెంచుతున్నాయి.

# నా పార్టీలో ఎవరూ గంజాయి, డ్రగ్స్ కానీ తీసుకోలేదు..



**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలలో గంజాయి అంటూ పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్అయ్యాయి. మంగ్లీ పోలీసుల మీద విరుచుకుపడుతున్నట్టుగా ఉన్న వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు మంగ్లీ ఫోటో వాడుతూ ఏకంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదంటూ సోషల్ మీడియా వేదికగా వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు మంగ్లీ ఈ విషయం మీద స్పందించింది. ఈ మేరకు ఆమె ఒక వీడియో రిలీజ్ చేసింది. అందరికీ నమస్కారం, నిన్న ఏదైతే నా బర్త్ డే పార్టీ జరిగిందో, ఒక చిన్న ఇంట్లో పార్టీ లాగా ఒక ఫ్యామిలీ ఫంక్షన్ లాగా జరుపుకోవాలని ఒక ఉద్దేశంతో మా ఫ్యామిలీ వాళ్ళ కోరిక మేరకు ఒక రిసార్ట్లో మా అమ్మానాన్నలతో కలిసి మా ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి నేను జరుపుకోవడం జరిగింది.

అక్కడ మా అమ్మానాన్నలు, నా ఫ్రెండ్స్ మా అమ్మానాన్నల ఫ్రెండ్స్ , మా ఫ్యామిలీ ఫ్రెండ్స్ మా టీమ్ మెంబర్స్ మాత్రమే పాల్గొనడం జరిగింది. మా పార్టీలో లిక్కర్ ఉంది సౌండ్ సిస్టం ఉంది. అయితే ఇలా పార్టీలో సౌండ్ సిస్టంకి, లిక్కర్ కి పర్మిషన్ తీసుకోవాలని ఐడియా నాకు లేదు. ఎందుకంటే అనుకోకుండా సడన్గా ప్లాన్ చేసుకుని వెళ్లిపోవడం జరిగింది. పర్మిషన్ తీసుకోవాలని తెలిసి ఉంటే నేను ముందే పర్మిషన్ తీసుకుని ఉండేదాన్ని. నేను మా పార్టీలో ఎలాంటి తప్పు చేయలేదు. పార్టీ గురించి కూడా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని నాకు ఎవరూ చెప్పలేదు. ఎవరైనా చెప్పి ఉంటే నేను పోలీస్ పర్మిషన్ తీసుకునే దాన్ని. వీడియోలో చూపిస్తున్నట్లు పార్టీలో ఎక్కడా విదేశీ మద్యం దొరకలేదు. పార్టీలో ప్యూర్ గా లోకల్ లిక్కర్ మాత్రమే ఉంది అదే పోలీసులకు దొరికింది. అలాగే మా పార్టీలో గంజాయి తీసుకున్న వ్యక్తి కూడా దాన్ని ఎక్కడో తీసుకుని పార్టీకి రావడం జరిగింది. నా పార్టీలో ఎవరూ గంజాయి కానీ డ్రగ్స్ కానీ తీసుకోలేదు. నేను ఈ పార్టీని నా ఫ్యామిలీ ఫ్రెండ్స్ టీమ్ మెంబర్స్ తో చేసుకున్నాను నా ఫ్యామిలీ మెంబర్స్ ముందు నేను తప్పు ఎలా చేస్తాను అంటూ ఆమె ఒక వీడియో విడుదల చేసింది.

# నేను ఉన్నంతవరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదు!



**మొదటిపేజీ తరువాయి**

జనాల్లో చర్చ జరిగేందుకే కేసీఆర్‌కు కవిత లేఖ అంటూ హడావుడి చేశారు. నేను అధికారంలో ఉన్నంతవరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ప్రవేశం ఉండదు, రానివ్వను. తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి. కిషన్ రెడ్డి, కేసీఆర్ ఒకటే. సమాజంలో అంతరాలు ఉన్నంతకాలం నక్సలిజం ఉంటుంది. నక్సలిజం రూపాంతరం చెందుతుంది కానీ.. పూర్తిగా అంతరించదు, అంతరించే అవకాశమే ఉండదు. మానవజాతి మనుగడ సాగించినంతవరకు నిక్సలిజం కూడా మనుగడ సాగిస్తుంది' అని అన్నారు. 'రెండు రోజుల్లో మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వాస్తవాలను ప్రజల ముందుంచుతాను. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న వారికే పదవులు, బాధ్యతలు. మా ఇంట్లో నేను మినహాయించి ఎవరూ రాజకీయాల్లో క్రియాశీలంగా లేరు. నా సోదరులంతా వాళ్ల వాళ్ల బిజనెస్‌లు చేసుకుంటున్నారు. కవిత చేసిందంతా "అసెంబ్లీ రౌడీ" సినిమా తరహా డ్రామా. కేటీఆర్ చెప్పినట్టు కిషన్ రెడ్డి నడుచుకుంటున్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి మంజూరు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కరోజు కూడా కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదు. రీజినల్ రింగ్ రోడ్డు సహా అనేక ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు భూసేకరణను నేనే క్లియర్ చేశాను' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# సింగిల్‌గా కేసీఆర్.. విచారణలోనూ వ్యూహాలు!

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

అంతన్నారు. ఇంతన్నారు. వారాల తరబడి కసరత్తు చేశారు. మందీమార్బలంతో తరలివచ్చారు. BRK భవన్ ముందు బల ప్రదర్శన చేశారు. తనతో పాటు లోనికి 9 మంది వస్తారన్నారు. కేసీఆర్ అంటే మజాకా? ఆ మాత్రం హడావుడి ఉండాల్సిందే అనుకున్నారు. కమిషన్ ముందుకు వెళ్లాక సీన్ అంతా మారిపోయింది. తనకు హెల్త్ బాలేదని.. జలుబు చేసిందని.. తనొక్కడినే సింగిల్‌గా విచారించాలని కమిషన్‌ను కోరారు కేసీఆర్. ఇన్ కెమెరా ప్రొసీడింగ్స్ కావాలన్నారు. అదేంటి? జలుబు ఓ పెద్ద అనారోగ్యమా? అప్పటి వరకూ జరిగిన హంగామా ఏంటి? కేసీఆర్ రిక్వెస్ట్ ఏంటి? అనుకున్నారు అంతా.

**బయట ప్రచారం.. లోపల..?**

గులాబీ బాస్‌కు అప్పటికప్పుడే అనారోగ్యం వచ్చిందా? ముందునుంచే బాలేక పోతే.. తనతో పాటు 9 మంది లోనికి వచ్చేలా ఎందుకు పర్మిషన్ తీసుకున్నట్టు అనే అనుమానం వ్యక్తం అవుతోంది. సింగిల్‌గా ఎంక్వైరీ చేయించుకోవాలని ముందే ఫిక్స్ అయితే.. మరి, అన్నేసి కార్లు, అంతమంది నాయకులతో ఎందుకు హడావుడి చేసినట్టు? బయట మాత్రం ఫుల్ ప్రచారం కావాలి? లోపలి మేటర్ మాత్రం బయటకు రావొద్దనా? కేసీఆర్ రిక్వెస్ట్ వెనుక వ్యూహం దాగుందా? అనే చర్చ నడుస్తోంది.

**దైవ సాక్షిగా.. ముగ్గురు మాత్రమే..**

జస్టిస్ ఘోష్ మాత్రం కేసీఆర్ రిక్వెస్ట్‌ను కాదనలేక పోయారు. ఆయన కోరినట్టే ఏకంత విచారణకు అంగీకరించారు. నాయకులను, అధికారులను, సిబ్బందిని బయటకు పంపించేసి.. కమిషన్ హాల్‌లో కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ తో పాటు కమిషన్ కార్యదర్శి మురళీధర్.. కేసీఆర్.. మాత్రమే ఉన్నారు. దైవ సాక్షిగా భగవంతునిపై ప్రమాణం చేయించి కేసీఆర్ విచారణను ప్రారంభించి.. స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.





**50 నిమిషాల్లోనే..**

కేసీఆర్‌తో ఇన్ కెమెరా ఎంక్వైరీ జరిగింది. 50 నిమిషాల్లోనే ఆ విచారణ ప్రక్రియ ముగిసింది. కేసీఆర్ బయటకు వచ్చి.. కారెక్కి ప్రజలకు అభివాదం చేసి వెళ్లిపోయారు. కమిషన్ ఆఫీసుకు వెళ్లేటప్పుడు నీరసంగా, కష్టంగా నడుస్తూ వెళ్లిన గులాబీ బాస్.. రిటర్న్‌లో వెళ్లిపోయేటప్పుడు మాత్రం హుషారుగా కనిపించారు. కారుపై నిలుచుని మరీ చేతులు ఊపుతూ పూర్తి ఆరోగ్యంగా, ఆనందంగా కనిపించారు. అంటే.. సింగిల్‌గా ఎంక్వైరీ కోసమే అంత డ్రామా చేశారా? అనే అనుమానం వ్యక్తం అవుతోంది. ఎందుకు? అసలెందుకు కేసీఆర్ ఏకాంత విచారణ కోరారు? అందరి ముందు విచారణ ఎందుకు ఎదుర్కోలేదు? కమిషన్ వేసే ప్రశ్నలతో ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనుకున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**కేసీఆర్‌కు 18 ప్రశ్నలు..**


కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముందే రెడీ చేసుకుని వచ్చిన బుక్ లెట్‌ను కమిషన్‌కు అందజేశారు కేసీఆర్. కమిషన్ 18 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యారేజీల నిర్మాణం కేబినెట్ అనుమతితో చేశారా? అంటే అవును అని కేసీఆర్ సమాధానం చెప్పారట. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుపై కమిషన్ ప్రశ్నించగా.. నిధుల సమీకరణ కోసం ఏర్పాటు చేశామని కేసీఆర్ అన్నారట. బ్యారేజీల్లో నీళ్లను నింపమని ఎవరు ఆదేశించారు అని అడగ్గా.. టెక్నికల్ అంశాల ఆధారంగా స్టోరేజ్ నిర్ణయం అధికారులు తీసుకున్నట్టు తెలిపారట. బ్యారేజీల లొకేషన్స్ మార్పు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని ప్రశ్నించగా.. టెక్నికల్ నివేదికల ఆధారంగా బ్యారేజీల లొకేషన్స్ మార్పులు జరిగాయని చెప్పినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతి అంశాన్ని కేబినెట్ అనుమతి ఉందని కేసీఆర్ చెప్పారని.. ప్రాజెక్టు అనుమతులకు సంబంధించిన లేఖలు, CWC లేఖలను కమిషన్‌కు ఇచ్చారని సమాచారం.

# తెలీదు, గుర్తులేదు, మర్చిపోయా..

- సిట్ విచారణలో ప్రభాకర్‌రావు సమాధానాలు!
- ముగిసిన ప్రభాకర్ రావు సిట్ విచారణ
- 9 గంటలు కొనసాగిన విచారణ
- ప్రభాకర్ రావుపై సిట్ ప్రశ్నల వర్షం
- జూన్ 14న మరోసారి విచారణకు ప్రభాకర్ రావు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు.



తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాదీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాతపూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

## నేషనల్ పార్కు ఎన్‌కౌంటర్ మృతుల్లో మరో ముగ్గురి గుర్తింపు

- ఆయుధాలను పరిశీలిస్తున్న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ చిత్రంలో ఇతర అధికారులు

**ప్రజాక్షేత్రం, చర్ల:**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అభయారణ్యంలో ఈనెల 7న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఐదుగురు మావోయిస్టుల్లో ముగ్గురి వివరాలను గుర్తించినట్లు పోలీసులు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నేషనల్ పార్కు అభయారణ్యంలో ఈనెల 5న జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ (సీసీఎం) సభ్యుడు గౌతమ్ ఎలియాస్ సుధాకర్, 6న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌జడ్‌సీఎం) మైలారపు ఆడెల్లు ఎలియాస్ భాస్కర్ మృతిచెందిన సంగతి తెలిసిందే. 7న ఎదురు ఎదురుకాల్పుల్లో మరో ఐదుగురు మరణించగా వీరిలో ముగ్గురిని పోలీసులు గుర్తించారు. మృతుల్లో రైనీ (నేషనల్ పార్కు ఏరియా ఏసీఎం), సుదూరు పూనెం (ఏసీఎం గౌతమ్ గార్డు), మహేశ్ కుడియం ఉన్నారు. మరో ఇద్దరి వివరాలు గుర్తించాల్సి ఉందని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్‌యాదవ్ తెలిపారు.

# అనాథ విద్యార్థి గృహంలో జడ్జి సుదర్శన్ జన్మదిన వేడుకలు

**ప్రజాక్షేత్రం, సరూర్ నగర్ (జూన్ 11)**

ఆర్కేపురంలోని అనాథ విద్యార్థి గృహంలో బుధవారం రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి సుదర్శన్ తన జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుదర్శన్ మాట్లాడుతూ.. ఈ గృహం అనాథ విద్యార్థులకు ఒక అద్భుత గృహమని, విద్యార్థులకు అందమైన భవనం, అద్భుతమైన సౌకర్యాలు ముఖ్యంగా మంచి లైబ్రరీ, మంచి గాలి, వెలుతురు గల సదుపాయాలు ,ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, స్టడీ హాల్ అన్ని సమకూర్చి వారిని ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివిస్తూ, బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నందుకు తాను తన జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో చేసుకున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి మంచి దాతలను పంపిస్తామని గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ సమక్షంలో ప్రకటించారు. జన్మదిన వేడుకల తదనంతరము గృహంలోని 120 మంది విద్యార్థులకు విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ మాట్లాడుతూ .. జడ్జి సుదర్శన్ మంచి మనసుతో అనాథ గృహములో విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు చేసుకొని పిల్లలకు మంచి విందు భోజనం ఏర్పాటు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# రిపోర్ట్ వచ్చాక చర్యలు తప్పవు..

- ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలం: పొంగులేటి
- కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ వచ్చాక చర్యలు తప్పవు
- ఎంత పెద్దవాళ్లు ఉన్నా చట్టపరమైన చర్యలు ఉంటాయి
- జాతిపితగా చెప్పకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చింది

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**



కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. ములుగు జిల్లాలో మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

'తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చింది' అని మంత్రి పొంగులేటి విమర్శించారు.

'కమిషన్ రిపోర్టు ఆధారంగా దీని వెనక ఎంత పెద్ద వాళ్లు ఉన్నా.. వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్,జూన్ 11(ప్రజాక్షేత్రం):** మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలోని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు.అలాగే స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు(సుగ్లాంపల్లి, శ్రీరాములపల్లి)లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్,మిషిన్ భగీరథ మంచినీటిని పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్,ఏ.ఇ. రాజ్ కుమార్,సంబంధిత వార్డ్ ఆఫీసర్లు,ఆర్పీలు,మంచినీటి సరఫరా సిబ్బంది,శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## పలిగుట్ట పరిసరాల ప్రాంతంలో భారీ భూమి కబ్జా

- **రోడ్డుపై బైఠాయించిన గ్రామ ప్రజలు**
- **కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్.**

**నిజామాబాద్,జూన్ 11(ప్రజాక్షేత్రం):** భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి మీరు ఎసన్న వ్యక్తం చేస్తున్నారు.నందిపేట్ మండల కేంద్రంలోని పలుగుట్ట సర్వేనెంబర్ 629 630 గల భూమి ప్రభుత్వ భూమి నందిపేట్ కేంద్రానికి చెందిన పెట్రోల్ బంక్ జోహార్ బాబు అనే వ్యక్తి చింరాజుపల్లి శివారులో తక్కువ ఉన్న భూమిని నందిపేట్ శివారులోకి అక్రమంగా ప్రవేశించి సుమారు 16 ఎకరాలకు పైచిలుకు భూమి కబ్జా చేయడం జరిగింది అదేవిధంగా అక్రమంగా కాజా మరియు ఆంధ్ర నగర్ మాజీ సర్పంచ్ రామకృష్ణ దొంగ చాటుగా రాత్రులలో గత రెండు సంవత్సరాలుగా మొరం తీసి పర్యావరణాన్ని ఆధ్యాత్మిక క్షేత్రమైన పల్లిగుట్ట పుణ్యక్షేత్రాన్ని నాశనం చేశారని వారి పైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని నందిపేట గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు కోరడం జరిగింది. దీనిపైన నిర్లక్ష్యం వహించిన ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని రాస్తారోకో నిర్వహించడం జరిగింది.



## గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన చౌటుప్పల్ యాదవ సంఘ నాయకులు

**చౌటుప్పల్,జూన్ 11(ప్రజాక్షేత్రం):** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానం చేశారూ.ఈ సందర్భంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతు..యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాఅధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్,నల్ల పర్వతాలు యాదవ్,ఆవుల ఏసు యాదవ్,గంగనబోయిన వెంకటేష్ యాదవ్,మార్గం నర్సింహా యాదవ్, నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్త్రారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్,ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్,మెండే బుచ్చయ్య యాదవ్,ముక్కెర్ల రాజు యాదవ్,యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్, చినుకని శివప్రసాద్ యాదవ్,చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

- **రూ.7 కోట్ల 29 లక్షల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల**
- **శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్ 11 (ప్రజాక్షేత్రం):** నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని శాసనసభ్యులు టీ ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ లో రూ.729.05 లక్షల అభివృద్ధి పనులకు డివిజన్ నెంబర్ 2,3, 5, 6,7, 13, 14 వ డివిజన్లలో వివిధ కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కమిషనర్ బి. శరత్ చంద్రతో కలిసి శంకుస్థాపలు చేశారు. వివిధ కాలనీ లలో రూ.729.05 లక్షలతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు నూతన సీసీ రోడ్లు అభివృద్ధి పనులను ఆయన ప్రారంబించారు. కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో 2 కోట్ల 30 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది.పద్మ శ్రీ కాలనీ ,నరసా రెడ్డి మరియు ఫిఅండ్ టీ కాలనీ లో 1 .75 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.55లక్షలతో డ్రైనేజ్ లైన్ వ్యవస్థ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి. యాదయ్య అసిస్టెంట్ ఇంజనీర్ వి. రాజ్ కుమార్,బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు సాగర్, తలారి చంద్రశేఖర్, పద్మావతి పాపయ్య యాదవ్, షాపురం శ్రీనాథ్ రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, మాజీ కోఆప్షన్ నెంబర్లు మలాకిరత్నం, సీనియర్ నాయకులు గోకరి సురేష్ గౌడ్, విష్ణు సయ్యద్ ఖాజా, శ్రీనివాస్ పలువురు మాజీ కార్పొరేటర్లు , కోఆప్షన్ సభ్యుల ,పార్టీ నేతలు కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలి

**జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు**

**పెద్దపల్లి,జూన్ 11(ప్రజాక్షేత్రం ):** స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ,ఇతర విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల యాజమాన్యులు తమ యొక్క స్కూల్ బస్సులు, ఇతర వాహనాల ఫిట్నెస్ (వాహన సామర్థ్య పరీక్ష) రెన్యువల్ చేసుకోవాలని అన్నారు.ప్రతి స్కూల్ బస్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35 కు అనుగుణంగా నిబంధనలు పాటించాలని లేని పక్షంలో అపరాధ రుసుము రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా



అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



## వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో వైద్య పరీక్షలు

- **సమస్యలపై కూటమి ప్రభుత్వంకు నివేదన**
- **సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

**విశాఖపట్నం,జూన్ 11(ప్రజాక్షేత్రం):** విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను కలిసి దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం కు తెలియ చేయాలి అని కోరుతూ 12 అంశాలు పై వినతి పత్రం సమర్పించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వర్కింగ్ జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయించాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఈ నెల 21వ తేదీన జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం పూర్తయిన వెంటనే దీనికి సంబంధించిన నిర్ణయం తీసుకుంటామన్నారు.చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని,త్వరలో ఏర్పాటు చేయనున్న అక్రెడిటేషన్ కమిటీలో ఎపిడబ్ల్యూజేఎఫ్,ఎపిబిజెఎ లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోం మంత్రి ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ, జిల్లాల్లో పోలీసు ఉన్నతాధి కారులతో కూడిన కమిటీలను తక్షణం ఏర్పాటు చేసి జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. మీడియా అకాడమీని బలోపేతం చేసి, ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు కార్మిక భీమా, ఆరోగ్య బీమా సదుపాయం వర్తింపచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జర్నలిస్టులకు పింఛను సదుపాయం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, చింతాడ మదన్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వి. ఎస్. జగన్ మోహన్ రావు ఇతర ప్రతినిధులు కె.వి శర్మ, పి రవిశంకర్, బి. అప్పల నాయుడు, కే సత్య నారాయణ,కె. తులసీదాస్, టి. కృష్ణమూర్తి, నగేష్, పి. శ్రీనివాసులు నాయుడు, డి. పి నాయుడు, జి. ఆర్. ఎస్. రమేష్,రమణమూర్తి, పి శ్రీలత, బి రేణుక, జి.సత్యనారాయణ, బితేజ,శివ,రమేష్,వెంకటరమణ,ఫణి తదితరులు పాల్గొన్నారు.





## కొత్తగూడెం గ్రామ పరిధిలో పలు అభివృద్ధి పనులకు తీర్మాణం చేసినా వాటర్ షెడ్ కమిటీ

**నారాయణపురం,జూన్ 11(ప్రజాక్షేత్రం ):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం పంచాయితీ కార్యాలయం లో వాటర్ షెడ్ కమిటీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేయడం జరిగింది.గ్రామ రెవిన్యూ పరిధిలో రైతుల బోర్ల చుట్టూ ఇంకుడు గుంతలు, అదేవిధంగా చేపల చెరువులు, కందకాలు,పనులు చేయుటకు కమిటీ తీర్మానం చేయడం జరిగింది అని కమిటీ సభ్యులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష,కమిటి సభ్యులు గణం అంజయ్య,దోనూరి శేఖర్ రెడ్డి,రాచకొండ నరసింహ, రొమ్ముల జంగమ్మ,గుదే శేషికల,సిరిపంగి బాలరాజు,సర్కంటి యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శిశువులకు పూర్తి స్థాయిలో రోటాసిల్ వ్యాక్సిన్ అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.అన్న ప్రసన్న కుమారి**

**పెద్దపల్లి,జూన్ 11(ప్రజాక్షేత్రం):** శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు రెండు డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జి. అన్న ప్రసన్నకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ,రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి ,పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసుతో పాటు ఇవ్వాలని అన్నారు.రెండవ డోసు 10 వారాలకు,మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసును ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు.రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అధికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని,కావున ఈ వ్యాధి నిరోధక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు.పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం,దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును.ఈ వ్యాక్సిన్ వినియోగం పైన మరియు ఇవిన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా.స్వాతి భాను, వైద్యాధికారి,అఖిల, వి.సి.సి.ఎమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోద మల్లికార్జున్ గౌడ్

**చౌటుప్పల్,జూన్ 11(ప్రజాక్షేత్రం ):** మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు శ్రీ కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు .ఈ యొక్క కమిటీలో మునుగోడ నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ ఎన్నికకు సహకరించిన, పెద్దలకు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం,పూస నర్సింహా బెస్త కి ధన్యవాదాలు తెలుపుతూ,గోద మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు ఎం ఏ ఎస్ ఎస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావుకి కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ, ఆర్థిక,సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను (కుల వృత్తులు చేసుకునే) వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి, బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది .





## పారిశుద్ధ్య కార్మికులకు పాఠశాలల పరిశుభ్రతపై శిక్షణ

**సుల్తానాబాద్,జూన్ 11(ప్రజాక్షేత్రం):**

పెద్దపల్లి జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల స్థాయిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పాఠశాలల పరిశుభ్రతపై బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి యం.రాజయ్య హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో తరగతి గదులు,టాయిలెట్లు, వాష్ రూమ్ లు,కారిడార్లు, మెట్లు,ఆటస్థలాలు,సిబ్బంది గదులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే రోజుకు కనీసం రెండుసార్లు టాయిలెట్లను శుభ్రం చేయాలని సూచించారు.పారిశుధ్యానికి అవసరమైన సామాగ్రి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గవర్నమెంట్ హైస్కూల్ సుల్తానాబాద్ ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నాకర్ రెడ్డి,మండల ఆర్ పి.ఎ.కిషన్,సి.ఆర్.పి.లు సదానందం,రామచంద్రం ప్రియాంక మరియు ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ ప్రియాంక పాల్గొన్నారు.

# వరంగల్‌లో షాకింగ్ ఘటన..

- లవర్ తో జల్సాలు..
- అందరూ ఫంక్షన్‌కు వెళ్లడంతో సొంత ఇంట్లో దొంగతనం చేసిన యువకుడు..
- ప్రియురాలితో జల్సాల కోసం సొంతింటికే కన్నం.. 12లక్షల నగదు చోరీ..
- పోలీసుల అదుపులో నిందితుడు..

**వరంగల్ జూన్ 11(ప్రజాక్షేత్రం):**

జిల్లాలో ఓ కుర్రాడు చేసిన పనికి అందరూ షాక్ తిన్నారు. జల్సాలకు అలవాటు పడి, ప్రియురాలితో కలిసి తిరగడానికి సొంత ఇంటినే టార్గెట్ చేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి బీరువాలోని బంగారాన్ని ఎత్తుకెళ్ళాడు. కానీ, పోలీసుల నుండి తప్పించుకోవడం అంత సులువు కాదు కదా! చివరికి కటకటాల వెనక్కి వెళ్ళక తప్పలేదు. మరి అతగాడు పోలీసులకు ఎలా పట్టుబడ్డాడు.. అసలేం జరిగిందనే పూర్తి వివరాలు తెలియాలంటే ఇది చదవాల్సిందే.. జల్సాలు, ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు యువతీయువకులు.. దారుణాలకు పాల్పడుతున్నారు. మన, పర బేధం లేకుండా.. మంచి, చెడు విచక్షణ కోల్పోయి నేరాలు చేస్తున్నారు. ఇక తాజాగా ఓ యువకుడు ప్రియురాలితో కలిసి జల్సాలు చేయడం కోసం ఎంతకు తెగించాడంటే.. ఏకంగా సొంతింటికే కన్నం వేశాడు. బంగారం, డబ్బులు మాయం చేశాడు. అయితే దొంగతనం చేసి తెచ్చిన బంగారాన్ని అమ్మదామని భావించిన యువకుడికి పోలీసులు ఊహించని షాకిచ్చారు. అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడంతో ఇంటి దొంగ గుట్టురట్టయ్యింది. ఈ సంఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన ఆర్ఎంపీ గుర్రపు రామకృష్ణ ఇంట్లో మూడు రోజుల క్రితం అనగా జూన్ 8న ఆదివారం నాడు భారీ ఎత్తున చోరీ జరిగింది. 16 తులాలా బంగారాన్ని దోచుకెళ్లారు. రామకృష్ణ ఆదివారం నాడు హైదరాబాద్‌లో ఓ వివాహానికి హాజరవ్వడం కోసం ఇంటికి తాళం వేసి బయలుదేరాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సయమానికి తాళం పగులగొట్టి ఉంది.. దీంతో రామకృష్ణ కు షాక్ కొట్టినట్టు అయింది.. కారణం రామకృష్ణ దగ్గర ఉన్న 16 తులాల బంగారాన్ని ఇంట్లోనే దాచి ఫంక్షన్ కి వెళ్ళాడు.. ఇప్పుడు వచ్చి చూసేసరికి తాళం పగులకొట్టి ఉండటంతో అతడి గుండె ఆగినంత పనయ్యింది. ధైర్యం చేసి ఇంట్లోకి వెళ్లి చూస్తే ఏముంది బీరువాలోని దాచిన బంగారం చోరీకి గురైనట్లు అర్థం అయ్యింది.





## తడి,పొడి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యకుండా మున్సిపల్ వాహనానికే అందించాలి

**భీంగల్,జూన్ 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం నాలుగో వార్డ్ లో కూరగాయల హనుమాన్ గుడి ప్రాంతంలో నిత్యం చెత్త వేసే ప్రాంతంలో చెత్తను తొలగించి కాలనీవాసులతో కలిసి చెత్త వెయ్యవద్దని ప్రతిజ్ఞ చేయించి వారితో కలిసి మొక్కలను నాటడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. తప్పనిసరిగా తడి పొడి చెత్తను మున్సిపల్ వాహనానికే అందించాలని అన్నారు. ఎక్కడ కూడా చెత్త పారవేయొద్దు అన్నారు.వార్డ్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా కాలనీలోని ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో ఏలూరులో 12 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

**ఏలూరు జిల్లా,జూన్11(ప్రజాక్షేత్రం):** జరుగుతున్న కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పరిపాలనలో ప్రజా అవసరాలను గుర్తించి,రోడ్లకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి ప్రజాఆమోదయోగ్య పరిపాలన చేస్తున్నామని ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య,నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కూటమి ప్రభుత్వంపాలన నేటితోసంవత్సరంకాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఏలూరు నియోజకవర్గంలో జరిగిన ప్రగతి తెలుపుతూ స్థానిక ఆర్ ఆర్ పేట పార్కు వద్ద ఏర్పాటుచేసిన పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించి 6 కోట్ల 17 లక్షల రూపాయల రూపాయలతో 97 పనులకు ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. మరో 6 కోట్ల 24 లక్షల రూపాయలతో 23 పనులకు శంకుస్థాపనలు జరిగాయన్నారు. ప్రజల మధ్యలో తిరిగినప్పుడు వారి వద్ద నుండి తెలుసుకున్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ కార్పొరేషన్ పాలకవర్గం,కమిషనర్ సహకారంతో అందరూ కలిసికట్టుగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాసనసభ్యులు బడే చంటి అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా. రాష్ట్రంలో జరిగిన ప్రగతిని ప్రజలకు తెలియజేస్తున్నాము. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ నాయకులు లోకేష్ అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి,సంక్షేమంలో ముందుకు వెళ్తున్నారన్నారు. ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య నాయకత్వంలో,మేయర్ గా మేము,డిప్యూటీ మేయర్లు,కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు అందరూ కలసికట్టుగా నగర అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామ మన్నారు.ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులు 38 లక్షల రూపాయలతో 19వ డివిజన్ సుందరయ్య కాలనీలో బీ.టీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గారు మేము శంకుస్థాపన చేసామన్నారు. ఈ సంవత్సర కాలంలో ఏలూరు నగరంలో 12 కోట్ల 45 లక్షల రూపాయలు ఖర్చు చేసి 120 రోడ్లు, డ్రైనేజీలు ,రోడ్లు మరమ్మతులు,వాటర్ పైప్ లైన్లు లీకేజీలు,అన్న క్యాంటీన్లు అభివృద్ధి చేశామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ.భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గ భవాని శ్రీనివాస్ ఎంఈ ఈ.సురేంద్రబాబు, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, కార్పొరేటర్లు ఎర్రంశెట్టి నాగబాబు,కత్తిరి రామ్మోహన్రావు,సబ్బన శ్రీనివాసరావు, పైడి వెంకట్రావు, పాము శామ్యూల్, ఈదుపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 617 కేసులు పరిష్కారం

**చేవెళ్ల, జూన్ 11(ప్రజాక్షేత్రం):**

జాతీయ న్యాయ సంస్థ అదేశాల మేరకు చేవెళ్ల కోర్టు లో జూన్ 9 నుంచి 11వరకు నిర్వహించిన లోక్ అదాలత్ లో 617 కేసులు పరిష్కరించి రూ. 11,19,850 జరిమానా విధించామని చేవెళ్ల సీనియర్ న్యాయ మూర్తి దశరథ రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 14 వరకు లోక్ అదాలత్ కొనసాగుతుందని, ఆ లోపు డ్రంకన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ఇతర సివిల్, క్రిమినల్ తగాదాలు ఉన్న వాళ్ళు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ న్యాయమూర్తి కొత్త రవి, స్పెషల్ రిటైర్డ్ న్యాయమూర్తి కే లక్ష్మన్, చేవెళ్ల ట్రాఫిక్ సి ఐ వెంకటేశం, చేవెళ్ల ఎస్ హెచ్ ఓ భూపాల్ శ్రీధర్, శంకరపల్లి ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ గౌడ్,షాబాద్ ఎస్ హెచ్ ఓ కాంతా రెడ్డి, మొకిల ఎస్ హెచ్ ఓ వీర బాబు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





## భీంగల్ పట్టణంలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర

**భీంగల్,జూన్11(ప్రజాక్షేత్రం):** భీంగల్ పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతరను నిర్వహించారు.బోయిగల్లి గంగపుత్ర సంఘం నుండి భక్తులు బోనాలతో,మంగళ హారతులతో,వల గొడుగులు,డప్పుల చప్పుడుతో ఊరేగింపు నిర్వహించారు.భీంగల్ పట్టణంలోని రాథం చెరువు గంగమ్మ దేవి ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే గంగమ్మ దేవి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది.అర్చకులు రఘు నాగేంద్ర శివపార్వతుల కళ్యాణం,యజ్ఞంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు,అధిక సంఖ్యలో భీంగల్ ప్రజలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి బీసీలకు ఇవ్వాలి

**చెరుకు శివయ్య గౌడ్**

**వలిగొండ,జూన్ 11(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పదవి బీసీ నాయకులకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ శివయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఎంపికై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించారు అని అన్నారు.బీసీ నాయకులకు అవకాశం కల్పించాలని శివయ్య గౌడ్ అన్నారు.అధ్యక్షుడి పదవి కోసం తన దరఖాస్తులు జిల్లా అధ్యక్షుడు ఆర్ ఎం సంజీవరెడ్డికి అందజేశామని అన్నారు.



## బెజ్జోర గ్రామంలోఅమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమం

**భీంగల్,జూన్ 11(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలోని బెజ్జోర గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ఐ.స్వర్ణలత ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడి బాట పోగ్రాం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా ఎంపీడీవో సంతోష్ కుమార్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులతో లబ్ధిదారులతో పిల్లల నమోదు కొరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయటం జరిగింది.భీంగల్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఐ. స్వర్ణలత ప్రీస్కూల్ ఆక్టివిటీస్ గురించి అంగన్వాడిలో నిర్వహించే కార్యక్రమాలను తల్లులకు వివరించి చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎగ్ బిర్యానీ,స్వీట్ పొంగల్ తయారుచేసి తల్లులకు, పిల్లలకు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి భీంగల్ ప్రాజెక్ట్ సెక్టార్ సూపర్ వైజర్ శారద,అంగన్వాడి టీచర్స్ కె.అరుణ,యమ్. గంగాలక్ష్మి,జయంతి, అంగన్వాడి హెల్పర్స్ ఎ. లింబాయి,యమ్. మంజుల,పి. మంజుల, ఏఎన్ఎం,ఆశావర్కర్లు, వివోలు,ఎస్ హెచ్ జి మెంబర్స్,ఏఎల్ఎంఎస్సి కమిటి మెంబర్స్,మదర్స్ హాజరు కావటం జరిగింది



## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురాభి**

**పెద్దమందడి,జూన్ 11 (ప్రజాక్షేత్రం):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని పేద ప్రజలను మోసం చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఇల్లు లేని ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- నవాబుపేట రెవెన్యూ సదస్సులో 109దరఖాస్తులు
- చిగురుమామిడి తహసీల్దార్ ముద్దసాని రమేష్ వెల్లడి

**చిగురుమామిడి జూన్ 11(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం 2025తో చాలాకాలంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుందని చిగురుమామిడి తహశీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని రైతు వేదికలో తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 109దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.భూ సమస్యలున్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందని,దరఖాస్తులు తీసుకున్న అనంతరం రెవెన్యూ అధికారులు విచరణ చేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు.12న రేకొండలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీతహసిల్దార్ తాడ స్వరూపరాణి, ఆర్ఐ అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్,సతీష్,విజయ,రికార్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్,బోయిని వంశీకృష్ణ,ఠాగూర్ దిలీప్ సింగ్, బోయిని ప్రశాంత్, ఠాగూర్ ధర్మేందర్ సింగ్,కొక్కిసా శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల దగ్గర కొనసాగుతున్న జన జాతర

- పండగల సన్నబియ్యాన్ని తీసుకెళ్తున్న పేదలు
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్న గడ్డం శ్రీనివాస్ రెడ్డి
- మూడుసార్లు వేలిముద్రలు.. సర్వర్ బిజీతో రేషన్ డీలర్ల ఇబ్బందులు
- ఓగులాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి

**చిగురుమామిడి జూన్ 11(ప్రజాక్షేత్రం):**

ప్రతి పేద కుటుంబం సంపన్న కుటుంబాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని, రేషన్ తీసుకునే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి కోరారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా రేషన్ షాపుల దగ్గర జన జాతర సాగుతుందని, మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి ఇస్తుండడంతో పేద ప్రజలు ఎంతో సంతోషంతో క్యూ లో ఉండి బియ్యాన్ని తీసుకుంటున్నారని అన్నారు. పేద ప్రజలు కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం ఇస్తుండడంతో మూడు సార్లు వేలి ముద్రలు పెట్టాలిసి వస్తుందని దింతో సర్వర్ బిజీ అవుతుందని దింతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు డీలర్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 10సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోని ఓగులాపూర్ డాంబర్ రోడ్డుతో పాటు,సీసీ రోడ్ల నిర్మాణం,నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో గ్రామంలో అభివృద్ధి ప్రారంభమవుతుందన్నారు.ఓగులాపూర్ గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని,గత కొన్ని సంవత్సరాలుగా తమ సమస్యలను పట్టించుకున్న నాయకుడే లేడని వారు ఆవేదనవ్యక్తం చేశారు. ఓగులాపూర్ గ్రామాన్ని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దత్తత తీసుకొని ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు.





## సమస్యలపై ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు

**ఏలూరు జిల్లా,జూన్ 11 (ప్రజాక్షేత్రం):** జర్నలిస్టుల ఏ పి డబ్లు జే ఎఫ్ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చింతలపూడి లో చింతలపూడి ఎం. ఎల్. ఎ. సొంగా రోషన్ కుమార్ ని వారి కార్యాలయంలో కలిసి తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1) జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయింపు 2) మీడియా కమిషన్ ఏర్పాటు 3) జర్నలిస్టులకు పెన్షన్ 4) అక్రిడిటెషన్ కమిటీల్లో మీడియా కమిటీ ప్రతినిధులకు ప్రాతినిధ్యం 5) జర్నలిస్టు కమిటీలు ఏర్పాటు 6) మీడియా అకాడమీ బలోపేతం చేయడం 7) ప్రతి సంవత్సరం జర్నలిస్టులకు అవార్డులు అందజేయడం 8) జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత 9) భీమా సదుపాయం ఏర్పాటు 10) జర్నలిస్టులకు ఆరోగ్య భీమా 11) జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు తదితర అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో APWJF ఏలూరు జిల్లా కోశాధికారి కె. నాగ చిన్నారావు, సంయుక్త కార్యదర్శి ఎం. రవి, కె. రజనీకాంత్, టి. సంజయ్, టి. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్

**లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్**

**వలిగొండ,జూన్11(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్,హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు,మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి,బోజన నాణ్యత ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జి లు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి ఉన్నారు.





## వలిగొండ లో అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**అంగన్వాడి టీచర్ సోమేశ్వరి**

**వలిగొండ,జూన్ 11(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం లో అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.చిన్నారులకు పౌష్టిక ఆహారముతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను కూడా అందిస్తామని సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మోకిలలో హోటల్ ను ప్రారంభించిన భీమ్ భరత్

**శంకర్ పల్లి జూన్ 11(ప్రజాక్షేత్రం):**
శంకర్ పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో బుధవారం తుల్జా భవాని హోటల్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఫుడ్ లవర్స్ కు మోకిల అడ్డాగా మారిందన్నారు. అద్భుతమైన రుచులతో అన్ని రకాల టిఫిన్స్ లను అందిస్తుందని చెప్పారు. హోటల్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ ను ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ కు భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. హోటల్ ను ప్రారంభించిన భీమ్ భరత్ ను హోటల్ యజమాని కిషన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. హోటల్ యజమాని కిషన్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్, శంకర్‌పల్లి పట్టణాలకు సమీపంలో మోకిల ఉండటంతో పాటుగా ఈ ప్రాంతం నుంచి హైదరాబాదుకు తరచుగా విద్యార్థులు, వ్యాపారవేత్తలు ప్రయాణిస్తుంటారు. చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల ప్రజలు, ఆహార ప్రియులు తమ అభిమాన బిర్యానీని తమకు దగ్గర్లోనే ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మోకిలా తండా మాజీ సర్పంచ్ నీలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దేవల నాయక్, అశోక్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ముసుగులో దోపిడీ దొంగలు

**ఆరిలోవ,జూన్ 11(ప్రజాక్షేత్రం):** జీవీఎంసీ,జోన్2 పరిధిలో టౌన్ ప్లానింగ్ ఏసిపి తిరుపతిరావు, టీపిఓ బాలరాజు నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే ఆరిలోవ ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ నుంచి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు సాగుతున్న చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ జోనల్ ఏసిపి తిరుపతిరావు, టిపీఓ బాలరాజు లు అవకాశంగా తీసుకొని అడ్డంగా ఆయా నిర్మాణాదారుల నుంచి వసూలు చేస్తున్నట్లుగా తెలిసింది. ప్రతి నిర్మాణాలు వద్ద అంతో ఇంతో తీసుకుని వారిని వదిలేస్తున్నట్లుగా వీరిపై పలు ఆరోపణలువస్తున్నాయి. ఈ తరహాలోనే ఆయా నిర్మాణాల వద్ద ఊరు పేరులేని స్థానికంగా ఉన్న, దీంతో కొంతమంది బిల్డర్లు ఊరకుక్కలకుకొన్ని పత్రికలకు చెందిన వ్యక్తులు కూడా చేరి అడుక్కుతింటున్నట్లుగా తెలి సింది. బిస్కెట్లు వేసినట్లుగా వారి 200 లేదా 500 రూపాయలు ఇచ్చి తమ పని తాము చేసుకుంటున్నారు. అంతేకాకుండా జీవీఎం సీతో బేరాలు ఆడుకుని మధ్యవర్తిత్వం చేయమని కూడా కొంతమంది సూచిస్తున్నారు. అలా చేసిన వారికి మరో వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తున్నట్లుగా కూడా తెలిసింది. గత ఆరు నెలల కాలంలో ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు వారి నుంచి పెద్ద మొత్తంలో తీసుకుని వదిలి వేస్తున్నట్లుగా తెలిసింది. అందువలన అనుమతులు తీసుకోకపోయినా వీరి నిర్మాణాలకు ఎటువంటి అడ్డు అదుపు లేకుండా పోతోంది. విచ్చలవిడిగా సాగుతున్న ఇటువంటి నిర్మాణాల మీద ఇంతవరకు టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జోనల్ ఏసీపి. తిరుపతిరావు, టీ పీ ఓ లతో చేతులు కలిపిన కొంతమంది వ్యక్తులుఉదయం 6 గంటల నుంచి ఆయా నిర్మాణాల వద్దకు చేరుకుని అంత ఇంతో తీసుకుని వెళ్ళిపోతున్నారు. వీరు క్యారేజీలు పట్టుకుని మరి తిరుగుతున్నారు. దీంతో బిల్డర్లు కూడా ఇలా బిస్కెట్లు పడేస్తే చాలు మన నిర్మాణాల జోలికి ఎవరూ రారని ధీమాగా ఉంటున్నారు. ఎసిపి, టీ పిఓ లు అవినీతివరంగా రెచ్చిపోవడానికి కారణం తల తోకాలేని పత్రికలకు చెందిన వ్యక్తులే కారణమని చెప్పక తప్పదు. స్థానికంగా ఉన్న మరి కొంతమంది ఒక అడుగు ముందుకేసి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో చేతులు కలిపి చందాలు సాగిస్తున్నట్లుగా కూడా పలు ఆరోపణలు వస్తున్నాయి. సిటీలో ఇటువంటి వ్యక్తులపై పలు స్టేషన్లలో కేసులు కూడా నమోద య్యాయి. మీడియాను చూపిస్తూ ఆ కేసుల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్ని స్తున్నారు. ఇందుకు వివిధ అసోసియేషన్లకు సంబంధించిన కొంతమంది సహకరిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. ప్రధా సంగా ఆరిలోవలో చురుకుగా సాగుతున్న అనధికార నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టి సారించాలని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా తలా తోక లేని మీడియా ముసుగేసుకుని తిరుగుతున్న బ్రోకర్ల పై నగర పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరు తున్నారు. వీరిపై ఇప్పటికే పలు స్టేషన్లలో కేసులు నమోదైన విషయాని కూడా పరిగణంలోకి తీసుకోవాలని కొంతమంది బిల్డర్లు సైతం సూచిస్తున్నారు.

## విశాఖలో అట్టహాసంగా జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్

- పోర్ట్ స్టేడియంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఫ్లడ్ లైట్ మ్యాచ్
- క్రికెట్ ను ప్రోత్సహించిన ఘనత ఉత్తరాంధ్రకు ఉంది: యూజేఎఫ్ అధ్యక్షులు: డా. ఎం. ఆర్. ఎన్. వర్మ

**విశాఖపట్నం,జూన్ 11(ప్రజాక్షేత్రం):** క్రికెట్ క్రీడను ప్రోత్సహించిన ఘనత ఉత్తరాంధ్రకు ఉందని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ అధ్యక్షులు డాక్టర్. ఎం. ఆర్. ఎన్ వర్మ అన్నారు. కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు వంశీయులైన సర్ విజ్జు భారతదేశంలో మొట్టమొదట భారత్ క్రికెట్ జట్టు ఏర్పాటు, తగిన తర్ఫీది ఇవ్వడం, తమ సొంత నిధులతో లండన్ తీసుకువెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. వృత్తి రీత్యా నిరంతరం శ్రమించే జర్నలిస్టుల కోసం ఫ్లడ్ లైట్ లో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ ను విశ్వనాథ ఈవెంట్స్ పోర్ట్ స్టేడియం లో సోమవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది. సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు మాట్లాడుతూ రచనల్లో, వార్తా కథనాల్లో ,ఆటపాటల్లో క్రీడల్లోనూ పాత్రికేయులు రాణిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులను అందించిందన్నారు. కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితో పని చేసే జర్నలిస్టులకు క్రీడల వల్ల మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంటు కోఆర్డినేటర్లు చందు యాదవ్, రవి, రాహుల్.. భరత్ సమైక్యాంధ్ర జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్డర్ కిషోర్ కుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కే రాము.. ప్రధాన కార్యదర్శి ఆర్ రామచంద్రరావు, ఉపాధ్యక్షులు కే. చంద్రమోహన్,హరనాథ్ , పరుశరామ్ , ఈశ్వర రావు, ఈవెంట్ ప్రోత్సాహకులు జనసేన నాయకులు శిలపరశెట్టి శ్రీనివాసరావు. బిల్డర్ బి.గణేష్ కుమార్,ఫ్యూచర్ డెవలపర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవార్ల జాతరకు "వాసుపల్లి" రూ.1,00,000 విరాళం...

- అమ్మవార్ల జాతరకు "వాసుపల్లి" రూ.1,00,000 విరాళం...
- మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమారికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ నిర్వహకులు

**విశాఖపట్నం,జూన్ 11(ప్రజాక్షేత్రం):** 104 ఏరియాలో కొలువుదీరిన అమ్మవార్ల జాతరకు సొంత నిధులతో రూ.1,00,000లను వాసుపల్లి ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా జరిగే అమ్మవారి జాతరకు వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గాదేవి అమ్మవారిని ఆరాధించడంలో వాసుపల్లి గణేష్ కుమార్ ప్రతి దసరాలో 104 లో కార్యాలయంలో అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారన్నారు.అమ్మవారీ ఆశీస్సులు కలిగిన వాసుపల్లి గణేష్ కుమార్ అమ్మవార్ల జాతరకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ ప్రోత్సహిస్తారని చెప్పారు. అనంతరం వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ఇక్కడి స్థానిక ప్రజల ఆరాధ్య దైవం అమ్మవార్ల కరుణాకటాక్షం విశాఖ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. వేలాది మంది భక్తులు ఇక్కడి అమ్మవారిని తరచూ దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటారన్నారు. జాతర కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని వాసుపల్లి తెలిపారు.



## బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జూన్ 11(ప్రజాక్షేత్రం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ స్వీట్ హౌస్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ జాంగిర్, అనిఫ్ ఫాతీమ, సయ్యద్ ఖాజా మీయ, బోరరాం, కిషోర్, వైష్ణవ్, మహమ్మద్ తౌఫిక్, మహమ్మద్ రజాక్, మోటే శ్రీనివాస్, మహమ్మద్ షాకీర్, సూర్వి భారత్ గౌడ్, రామకృష్ణ రెడ్డి, అఖిల్ సాయి గౌడ్, హీరలాల్, మనోహర్, దినేష్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టిగిద్ద గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**నవాబ్ పేట జూన్ 11(ప్రజాక్షేత్రం):**

నవాబ్ పేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద పుడమి తల్లిని పూజించే గొప్ప సంబరం వ్యవసాయ పనులకు ప్రారంభం పౌర్ణమి శుభదిననా బండ్లు జోడేడ్ల అలంకణ తో గ్రామస్తులు అందరు గ్రామంలో ప్రధాన కూడలి వద్ద కలిసి ప్రారంభించారు. గ్రామం చుట్టూ బండ్లతో ఊరేగించి ఈ కార్యక్రమంలో చిన్నలు పెద్దలు గ్రామస్తులందరు కలిసి ఘనంగా ఈ సంవత్సరం అందరు పచ్చని భూమి కళకళ లాడాలి రైతుల ఇంట్లో చిరునవ్వులు చిందాలి అనీ గ్రామస్తులు అందరు సంతోషం వ్యక్తం చేశారు.





## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ

- ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి
- స్వాగతం పలికిన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ.సంపత్ కుమార్

**అలంపూర్,జూన్ 11(ప్రజక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ లోని జోగులాంబ అమ్మవారిని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ,ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి,ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి మరియు దేవాలయం కమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.
- జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విధ్యను అందించాలని టీయూడబ్ల్యూజే -ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన.
- హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.
- కలెక్టర్, డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ.

**శంకర్ పల్లి జూన్ 11(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి గారికి,డి ఈ ఓ సుశీందర్ రావు గార్లకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు, ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.

## మంగ్లీ ఎఫ్ఐఆర్ కాపీలో సంచలన విషయాలు

**భారీగా విదేశీ మద్యం, మత్తులో మహిళలు**



**చేవెళ్ల జూన్ 11(ప్రజాక్షేత్రం):** ప్రముఖ సింగర్ మంగ్లీ బర్త్ డే పార్టీ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశం అయింది. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. వేడుకలలో గంజాయి, విదేశీ మద్యం ఉపయోగించారని పోలీసులు నిర్ధారించారు. ఈ వేడుకలో ఇండస్ట్రీకి సంబంధించిన వారు 50 మంది పాల్గొనగా వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. తొమ్మిది మంది గంజాయి తీసుకున్నారని తేలింది. దీంతో వెంటనే మంగ్లీ మీద కేసు నమోదు చేశారు.

**కీలక విషయాలు..**

కేసు ఎఫ్ఐఆర్ లో కీలక విషయాలు ప్రస్తావించారు పోలీసులు. చేవెళ్ల ఎస్ఐ శిరీష రాత్రి 12 గంటల 45 నిమిషాలకు పెట్రోలింగ్ చేస్తుండగా ఈర్లపల్లిలోని త్రిపుర రిసార్ట్ నుంచి పెద్దఎత్తున శబ్దాలు వినిపించాయి. దీంతో ఆమె సిబ్బందితో కలిసి రిసార్ట్ లో దాడులు చేశారు. ఆ సమయంలో 10 మంది మహిళలు, 12 మంది పురుషులు ఉన్నట్లు గుర్తించారు. అయితే బర్త్ డే పార్టీ, లిక్కర్, డీజేకి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే పార్టీ నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వారిపై కేసు నమోదు చేశారు. అలాగే అనుమానంతో డ్రగ్ కిట్లతో అందరికీ టెస్టులు చేయగా ఒకరికి (దామోదర్) గంజాయి పాజిటివ్ గా వచ్చింది. దీంతో అతడిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. పోలీసులు అనుమతి జారీ చేయని విదేశీ మద్యం అక్కడ పెద్దఎత్తున ఉన్నట్లు గుర్తించారు. దీనికి సంబంధించిన ఎటువంటి లైసెన్స్ లేకపోవడాన్ని కూడా వారు ధృవీకరించారు. అనంతరం మంగ్లీని విచారించగా, ఈ పార్టీకి సంబంధించి డీజే, మద్యం వంటివన్నీ అనుమతి లేకుండానే ఏర్పాటు చేసినట్లు ఆమె అంగీకరించారు. పార్టీకి హాజరైన ప్రతి ఒక్కరికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, అందులో ఒక వ్యక్తి గంజాయి తీసుకున్నట్లు పాజిటివ్ ఫలితం వచ్చింది. దీని ఆధారంగా తీసుకుని పోలీసులు మంగ్లీతో పాటు రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, ఈవెంట్ మేనేజర్ మేఘరాజ్, దామోదర్‌లపై కేసులు నమోదు చేశారు. పార్టీలో డ్రగ్స్ తీసుకుంటే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని పోలీసులు అంటున్నారు.

## ఫోక్సో కేసులో నేరస్తునికి రెండేళ్ల జైలు శిక్ష, 30 వేల జరిమానా

జనం తోడు, సిద్దిపేట అర్బన్: పోక్స్ కేసులో నేరస్తుడికి రెండేళ్లు జైలు శిక్ష పడినట్లు సిద్దిపేట రూరల్ ఎస్ ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. నేరస్తుడు రాందేని అరవింద్ తండ్రి కనకయ్య, వయస్సు 23 సంవత్సరాలు, గ్రామం చింతమడక, మండలం సిద్దిపేటగా తెలిపారు. సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ తేదీ: 05122009 నాడు సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో మైనర్ అమ్మాయి కిరాణా షాప్ కి వెళుతుండగా పై నేరస్తుడు ప్రేమిస్తున్నానని వెంబడిపడి చేయి పట్టి గుంజినాడని ఫిర్యాదురాలు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ శంకర్, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది. తదుపరి కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది. ఆరోజు నుండి ఈరోజు వరకు సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్, సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీ వై. జయప్రసాద్ ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన నందున నేరస్తునికి 2 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. నేరస్థునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములు తన వాదనలు వినిపించారు ఎస్ఐ అపూర్వ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, లోకేశ్వర్ లోకేష్, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, హరిత, కీలక పాత్ర వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములు ను, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# ఇరిగేషన్ ఎస్ఈ నూనె శ్రీధర్‌పై ఇంటిపై ఏసీబీ దాడులు - వందల కోట్ల అక్రమాస్తుల సీజ్

- ఇరిగేషన్ ఈఈ శ్రీధర్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచిన ఏసీబీ
- శ్రీధర్ ఇంటితో పాటు బంధువుల ఇళ్లలో సోదాలు, భారీగా ఆస్తులు గుర్తింపు





హైదరాబాద్ జూన్ 11(ప్రజాక్షేత్రం):నీటిపారుదల శాఖ(ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్) ఈఈ నూనె శ్రీధర్ నివాసం, ఆఫీసు, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులను గుర్తించారు. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు, అమీర్‌పేటలో కమర్షియల్ బిల్డింగ్, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లుగా గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టుగా తేలింది. బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తన కుమారుడి పెళ్లిని డెస్టినేషన్ వెడ్డింగ్‌లో భాగంగా థాయ్‌లాండ్‌లో కోట్లు ఖర్చుపెట్టి జరిపించారు.


**భారీగా ఆస్తులు గుర్తింపు**

రెండు కార్లు, బంగారు ఆభరణాలతో పాటు బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు అవినీతి నిరోధక శాఖ నిర్ధరించింది. దీంతో శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి న్యాయస్థానంలో హాజరు పర్చారు. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు. కాగా శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్ 8లో ఈఈగా(ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీలకు సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘానికి అధ్యక్షుడిగా శ్రీధర్ వ్యవహరిస్తున్నారు.

# సఖిలో భద్రత ఏది..?

- సూరారం సఖి కేంద్రంలో ఇద్దరు మైనర్ బాలికల అదృశ్యం
- మిస్సింగ్ పై పలు అనుమానాలు
- సెక్యూరిటీ సిబ్బంది సమన్వయ లోపం
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువు
- సఖిలో భద్రత ఏది



**మేడ్చల్ జూన్ 11(ప్రజాక్షేత్రం):**

బాధిత మహిళలు, బాలికలకు అండగా నిలవాల్సిన సఖి కేంద్రంలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమైన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కలకలం రేపుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలేమి, సెక్యూరిటీ సిబ్బంది సమన్వయ లోపంతోనే బాలికలు అదృశ్యమైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇద్దరు బాలికల మిస్సింగ్‌తో సూరారంలోని సఖి కేంద్రం నిర్వహణ తీరు చర్చనీయాంశంగా మారింది.

**మిస్సింగ్ పై అనుమానాలు..?**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 7న అర్ధరాత్రి 17, 16 ఏళ్ల ఇద్దరు బాలికలు ఇంట్లో నుంచి పారిపోయేందుకు ప్రయత్నించి పోలీసులకు చిక్కారు. దీంతో పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి దగ్గరలోనే సఖి కేంద్రానికి తరలించారు. నాలుగు రోజులుగా వారు ఇద్దరు సఖి కేంద్రంలోనే బస చేస్తున్నారు. అయితే ఈ నెల 9న అర్ధరాత్రి సమయంలో వారిద్దరు సఖి కేంద్రం నుంచి అదృశ్యమయ్యారు. కాగా సఖి కేంద్రంలో ఉన్న కిటికి గ్రిల్స్ తొలగించి ఉండడం, ఇద్దరు మైనర్ బాలికలు కనిపించడకుండా పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. అయితే ఇద్దరు బాలికలు సఖి కేంద్రంలో ఉండడం ఇష్టంలేక బయటకు వెళ్లారా..? లేదా వారిని ఎవరైనా తప్పించారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే బాలికల మిస్సింగ్ పై సూరారం పోలీసులకు నిర్వాహకులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేయడంలో తాత్సారం చేస్తున్నట్లు సమాచారం. ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు సిబ్బంది అందుబాటులో లేరని పోలీసులు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు ఆలస్యం చేస్తుండడంతో వారి ఆచూకి కనుక్కునేందుకు ఇంకెంత తాత్సారం చేస్తారోననే సందేహాలు నెలకొంటున్నాయి.

**సేవలు అంతంతే..**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మహిళలు, బాలికలకు ఆపద వస్తే ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో పలుచోట్ల సఖి కేంద్రాలను ఏర్పాటు చేసింది. వారికి ఎక్కడ ఇబ్బందులు జరిగినా సఖి కేంద్రాన్ని ఆశ్రయిస్తే, వారి పక్షాన నిలబడాలి. సత్వర న్యాయం జరిగేలా చూడాలి. గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచార ఘటనలు లాంటివి ఏవి చోటు చేసుకున్నా హెల్ప్ లైన్ 181కు ఫోన్ చేస్తే, తక్షణమే వారికి సాయం అందించాలి. బాధితులకు కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహకారం అందించాలి. గృహహింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు, అత్యాచారాలు, స్త్రీలు, పిల్లల అక్రమ రవాణా, యాసిడ్ దాడుల నుంచి రక్షణ కల్పించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశం. సఖి కేంద్రం హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరపున కేసులు నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధితులకు అందించాలి.

**కొరవడిన పర్యవేక్షణ..**

జిల్లాల్లోని సఖి కేంద్రాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు కన్పిస్తోంది. సూరారంలోని సఖి కేంద్రంలో సరిపడా భద్రతా సిబ్బంది లేరు. ఉన్న సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సఖి కేంద్రం భవనం సైతం సెక్యూరిటికి, షెల్టర్ ఇచ్చేందుకు సౌకర్యంగా లేదని అక్కడి సిబ్బంది తెలియజేస్తున్నారు. అంతేకాకుండా ఈ కేంద్రంలో వర్కర్లు ఇటివల రాజీనామా చేసి వెళ్లిపోగా, అత్యవసర వినియోగానికి వాహనం కూడా అందుబాటులో లేదు. దీంతో సఖి కేంద్రం నిర్వహణ అగమ్యగోచరంగా మారింది. దీనికి తోడు సఖి కేంద్రం ఇన్‌చార్జ్ విధులు సక్రమంగా నిర్వహేంచడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సఖి కేంద్రం నిర్వహణతో పాటు బాధ్యుల పై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా అదే మా ఏజెండా

- సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా ఎం సత్తిరెడ్డి
- సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజుల ఎన్నిక







**చేవెళ్ల జూన్ 11(ప్రజాక్షేత్రం):** మండలంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల మహాసభలు ఘనంగా జరిగినాయి ఈ మండల మహాసభలలో సిపిఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రెండవసారి మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డి సహాయ సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు రెండవసారి సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని అదే మా ఎజెండా అని పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు కష్టజీవులకు కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు
- జిల్లా విద్యాధికారి కె రాము
- ప్రభుత్వ పాఠశాల లో తన పిల్లలను చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు




**ధర్మపురి జూన్ 11(ప్రజాక్షేత్రం):**

మండలం కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె రాము ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో భాగం గా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత, అక్షర లను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాల లో చేర్పించారు* ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరుగుతుందని మరియు అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. మండల విద్యాధికారి సీతా లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, ఆసిఫ్, రాజేష్, ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ గ్రామ పెద్దలు వెల్మల సతీష్, కుమ్మరి తిరుపతి, కుమ్మరి.రవి, ఒడ్డేటి భూమయ్య, ఒడ్డేటి నరేష్, సత్తంశెట్టి అనిల్, కుమ్మరి రాజన్న,ఆకుల ప్రసాద్ సి ఆర్ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన చార్జీలకు నిరసనగా కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం

- పేదలపై పెనుబారం బస్సు చార్జీలు.
- పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర.
- తగ్గించకుంటే ప్రజల పక్షాన పోరాటం తప్పదు.
- బిజెపి జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి.

**పరకాల జూన్ 11(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలు పేదలకు పెను భారం అవుతున్నాయని హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పరకాల పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బిజెపి పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగాడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిదగ్ధం చేసి వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఫ్రీ బస్సులు అని తెలిపి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలను పెంచి విద్యార్థులపై పెనుభారం మోపిందని, పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. పెంచిన చార్జీలను తగ్గించకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. ఆర్టీసీ పెంచిన బస్‌పాస్ చార్జీలను, బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని అన్నారు." తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నానాటికీ ప్రజలను భారంతో నలిపేస్తోంది. ఉచిత బస్ అంటూ మహిళలకు హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు విద్యార్థులపై భారీ ఆర్టీసీ ఛార్జీలను మోపుతోంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పెరిగిన జీవన వ్యయంతో ఇప్పటికే కుటుంబాలు నలిగిపోతుండగా, ఇప్పుడు బస్సు ఛార్జీలతో విద్యార్థులపై మరింత భారమైంది. దేశం మొత్తం గమనిస్తున్న విషయం ఏంటంటే - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దివాలా తీసింది. స్వయంగా ముఖ్యమంత్రి కూడా "పెట్టుబడులు లేవు, వెసులుబాటు లేదు" అని చెబుతున్నారంటే, ఈ పాలనకు ఎంత దారుణ స్థితి వచ్చిందో అర్థమవుతోంది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఒకవైపు ఉచిత బస్ అంటారు, మరోవైపు విద్యార్థులపై ధరలు పెంచుతారు. ఇది మొసళ్ల కన్నీరు. మీరు ఢిల్లీకి వెళ్తున్నారు - అది ప్రజల కోసమా? లేక రాహుల్ గాంధీకి ట్యాక్స్ ఖర్చుల కోసమా?

ఈ టికెట్ ధరలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ధరలు తగ్గించకపోతే, బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది" అని ఆయన హెచ్చరించారు. బిజెపి పరకాల మండల అధ్యక్షులు రాజకుమార్ నడికుడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ చందుపట్ల రాజేందర్ రెడ్డి ,కాచం గురు ప్రసాద్, దేవనూరి మేఘనాథ్, ఆర్పి జయంత్ లాల్ ,మార్త రాజభద్రయ్య ,కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి ,సంగా పురుషోత్తం ,పాలకుర్తి తిరుపతి తిప్పారపు సుధీర్ జంగిలి రాజేందర్ రావు దండు సురేష్ వేముల సధారాణి, ఎర్ర రామన్న, భాసాని సోమరాజు, భాస్కరాచారి, ఆకుల రాంబాబు, నాగేల్లి రంజిత్, దంచనాల కిరణ్ , ధర్నాసునీల్, పావుశెట్టి శ్రీనివాస్, పైండ్ల రంజిత్, కుంట మల్ల గణేష్, బూర వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీధర్, సదా మధుకర్ ,పిట్ట కిషోర్, సంగా నరేష్ ,సారంగ నరేష్, సంగా ప్రభాకర్, ముత్యాల దేవేందర్, ఆకుల రాజేందర్, నరేందర్, తడకపూర్ణ చందర్ ,దామ సతీష్. గుండెబోయిన నర్సయ్య ముస్కె దేవేందర్ సలెంద్ర భాస్కర్ దేవరాజ్, వంగ బిక్షపతి ఎకు సదయ్య, రాంబాబు ఏ. లింగయ్య కె. సాయి కుమార్ నగేష్, పరకాల పట్టణ నాయకులు, పరకాల రూరల్ మండల నాయకులు, నడికుడ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు 2 లక్షలు

- 3 కోట్లు దాటిన రేషన్‌కార్డుల లబ్ధిదారుల సంఖ్య
- నాలుగు విడతల్లో కొత్తగా 2.03 లక్షల కార్డుల మంజూరు
- పాతవాటిలో అదనంగా 29.81 లక్షల మంది సభ్యుల నమోదు

**తెలంగాణ బ్యూరో 11 (ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారుల సంఖ్య మూడు కోట్లు దాటింది. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి మంజూరు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేరుస్తున్న ప్రక్రియ జరుగుతోంది. ఈ మేరకు మే నెలాఖరు వరకు రేషన్ కార్డుల లబ్ధిదారుల సంఖ్య 3,11,28,921కి చేరుకుంది. ఈ ఏడాది జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభమైంది. ఇదే సమయంలో పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదుకూ అవకాశం కల్పించాలని పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. అందుకు అనుగుణంగా మీసేవతో పాటు కులగణన ద్వారానూ దరఖాస్తులు అందాయి. ఆయా దరఖాస్తులను పరిశీలిస్తూ విడతల వారీగా జనవరి 26, ఫిబ్రవరి 28, ఏప్రిల్ 24, మే నెల 23 తేదీల్లో నాలుగు విడతల్లో కొత్తగా 2,03,156 కార్డులు మంజూరు చేయగా, 9 విడతల్లో పాత కార్డుల్లో కొత్త సభ్యులుగా 29,81,356 మంది పేర్లను చేర్చారు. రేషన్‌కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియని, ఇంకా పరిశీలించాల్సిన దరఖాస్తులు పెద్దసంఖ్యలో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కొత్తగా మంజూరైనా రేషన్ కార్డులను స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా పత్రాల అందజేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఆ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిసింది.

**కుటుంబాల లెక్కలివీ**

**కులగణన సర్వే మేరకు కుటుంబాలసంఖ్య 1,15,71,457**

**పాతవి, కొత్తవి కలిపి మొత్తం ఆహార భద్రత కార్డులు 91,98,438**

**రేషన్‌కార్డులు ఉన్న కుటుంబాల శాతం 79.49**

# కాళేశ్వరం కమిషన్ విచారణపై ఉత్కంఠ..!

- కాళేశ్వరం కమిషన్ కేసులో ఏసీబీ దూకుడు..
- ఓవైపు మాజీ సీఎం కేసీఆర్ విచారణ..
- మరోవైపు.. ఏసీబీ రైడ్స్..

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

ఒకపక్క కాళేశ్వరం కమిషన్ విచారణ.. మాజీ ముఖ్యమంత్రిని పిలిచి విచారణ జరుగుతుంది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని ఉత్కంఠ ఓ వైపు నెలకొంది.. మరోవైపు ఏసీబీ అధికారులు తమ పని తాము చేసుకుంటూ పోతున్నారు.. మొన్నటికి మొన్న కాలేశ్వరం ఈఎంసీగా పనిచేసిన హరి రామ్ పై సోదాలు నిర్వహించి వందల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీన పరుచుకున్నారు.. ఆ దాడి నుంచి ఇంకా కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్లు మర్చిపోకముందే తాజాగా మరొక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు ప్రారంభించారు.. కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతిమయం అయిందని ఇప్పటికే ప్రభుత్వం బహిరంగంగానే చెప్తుంది.. అందులో పని చేసిన అధికారులు కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులను సంపాదించారని ఏసీబీ కూడా చెప్పింది.. కమిషన్ విచారణలో ఈ విషయం బహిర్గతమైంది.. ఇందులో 33 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కమిషన్ ఇప్పటికే రిపోర్ట్ చేసింది..

మరోవైపు ఏడు మంది ఈఎన్సీ స్థాయి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశాలు ఇచ్చింది.. కమిషన్ ఓ పక్క విచారణ చేస్తున్న తరుణంలోనే తాజాగా ఏసీబీ అధికారులు అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఒకపక్క మాజీ సీఎం కేసీఆర్ ని కమిషన్ పిలిచి విచారిస్తుంది. ఈ తరుణంలోని ఇవాళ ఉదయం కాళేశ్వరం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఇళ్లల్లో ఏసీబీ సోదాలను ప్రారంభించింది.. కాళేశ్వరం ప్రాజెక్టు ఎస్ ఆర్ ఎస్ పి కింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న నూనె శ్రీధర్ ఇంటిపైన ఏసీబీ అధికారులు సోదాలు ప్రారంభించారు.. శ్రీధర్ కు సంబంధించిన 20 చోట్ల సోదాలను ఏకకాలంలో ప్రారంభించారు.. హైదరాబాద్, బెంగళూరు, కరీంనగర్, వరంగల్ లో ఈ సోదాలను ప్రారంభించారు ఈ సోదాల్లో వందల కోట్ల రూపాయల విలువ చేసే స్థిర ఆస్తులను అధికారులు స్వాధీన పరుచుకున్నారు చాలా వరకు నూనె శ్రీధర్ కు సంబంధించి పలు హోటల్లో కూడా షేర్లు పెట్టినట్లు అధికారులు తీర్చారు.

ఎస్ఆర్ఎస్ పి కాళేశ్వరం ప్రాజెక్టు 8లో లక్ష్మీ పంపు నిర్వహణ బాధ్యతలను నూనె శ్రీధర్ చూస్తున్నారు. ఇతని ఆధ్వర్యంలోనే పెద్ద ఎత్తున పంపుల బిగింపు.. సొరంగం లాంటి పనులు పూర్తి చేశారు.. ఆ సందర్భంలో వందల కోట్ల రూపాయల ఆస్తులను శ్రీధర్ సంపాదించినట్లు అధికారులు తేల్చారు.. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల మేరకు నూనె శ్రీధర్ ఇంటిపైన ఇవాళ ఉదయం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఏకకాలంలో సోదాలను ప్రారంభించారు.. ఆస్తులకు సంబంధించిన ఫొటోలు వీడియోలు ఇప్పటికే బహిర్గతం అవుతున్నాయి.. నూనె శ్రీధర్ కు సంబంధించి హైదరాబాద్‌లో పలు కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం పంచుకున్నారు.. దేనికి తోడు వరంగల్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, అపార్ట్మెంట్లను కూడా గుర్తించారు.. మరోవైపు కరీంనగర్‌లో పలు హోటలలో పెట్టుబడులు పెట్టినట్లు అధికారులు తేల్చారు.. అంతేకాకుండా కరీంనగర్ లో కూడా పెద్ద ఎత్తున వ్యవసాయ భూములతో పాటు అపార్ట్మెంట్లు, ఇళ్లకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.. బెంగళూరులో కూడా పెద్ద ఎత్తున కమర్షియల్ కాంప్లెక్స్ లు, అపార్ట్మెంట్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అయితే ఈ ఆస్తుల విలువ వందల కోట్లలో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ జరుగుతున్న సోదరులు మునుముందు ఏం తేలుతుందో చూడాల్సిన అవసరం ఉంది..




# నేను బీఆర్ఎస్ పార్టీని వీడడానికి కారణం అదే!

- అప్పుడు కేసీఆర్ గొప్పలు చెప్పుకుని ఇప్పుడు తప్పించుకుంటున్నారు
- కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పల పాలు చేశారు
- కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదు
- మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణకు ఎక్కువ నిధులు

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**



ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారు అని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదు అని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.

'కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా..డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయి' అని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.

'కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్. ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం. కాళేశ్వరంలో

అవినీతి జరిగినా.. కనీసం ప్రాజెక్ట్ కూడా మిగలలేదు. మిగతా ప్రాజెక్టుల్లో అవినీతి జరిగినా.. ప్రాజెక్ట్ మాత్రం మిగిలింది. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురుంచి అడిగి ఉంటే ఈటల చెప్పే వారు. నేను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం' అని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.



# ప్రభుత్వ పాఠశాలలోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ..

- ఈ విద్యా సంవత్సరం నుంచే!
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ప్రభుత్వ పాఠశాలలోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ
- ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలోనూ ప్రీ ప్రైమరీ తరగతుల (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ)కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విద్యా సంవత్సరం (202526) నుంచి తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 210 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభానికి విద్యాశాఖ అనుమతి ఇచ్చింది. నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు ఆదేశాలు జారీ చేసింది.

ఇప్పటివరకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ కేవలం ప్రైవేటు పాఠశాలలకు మాత్రమే పరిమితం అయింది. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను నడుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి మాత్రమే పిల్లలకు చదువుకునే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు రాష్ట్రంలోని 210 ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పిల్లలకు మూడేళ్లు నిండగానే ప్రీ ప్రైమరీ కోసం తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి ఏడాది విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 18,133 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది మాత్రం 210 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**హైదరాబాద్, జూన్ 11(ప్రజాక్షేత్రం):**


కులకర్ణి రమాదేవి | స్రవంతి జాదవ్ | దేవులపల్లి రమేష్

కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితలు పోటీలో నిర్వాహకులు, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈవారం మగువా..ఓ మగువా!! కార్యక్రమంలో "సర్కారు బడి సకల సౌకర్యాల బడి"అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీలో ప్రథమ స్థానంలో కొలచన విజయ భారతి, ద్వితీయ స్థానంలో లక్ష్మి పద్మజ, దుగ్గరాజు, తృతీయ స్థానంలో జె.వి.విజయ్ కుమార్, వరలక్ష్మి, ఈ వారం విజేతలుగా నిలిచారని రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. రమాదేవి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం తెలుగు బాషను మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు, దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి కావున ప్రభుత్వ పాఠశాలలో పిల్లల చేర్పించాలని కోరారు. మా సంస్థ విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసుల ద్వారా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తాం

**ఆర్.కృష్ణయ్య హెచ్చరిక**




**హైదరాబాద్ జూన్ 11(ప్రజాక్షేత్రం):** రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తాం ఆర్ కృష్ణయ్య హెచ్చరిక తెలంగాణలో బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఇప్పటికే తీర్మానం చేసిన నేపథ్యంలో, ఆ తీర్మానానికి అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.

**రాష్ట్రాన్ని రణరంగంగా మారుస్తాం**

రిజర్వేషన్లను అమలు చేయకుండా ప్రభుత్వ విధానాలు ముందుకు సాగితే, రాష్ట్రాన్ని రణరంగంగా మార్చే స్థాయికి పోరాటాన్ని మలుపుతిప్పుతామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే తీవ్ర నిరసనలు తలెత్తేలా చేస్తామని తెలిపారు. దోపిడీకి గురవుతున్న బీసీలకు కనీస న్యాయం జరగాల్సిన సమయం ఇదేనని ఆయన పేర్కొన్నారు.

**బీసీ పథకాలు నీరుగార్చే కుట్ర జరుగుతోంది**

ప్రస్తుత ప్రభుత్వ పాలనలో బీసీ సంక్షేమ పథకాలు మరుగున పడుతున్నాయంటూ ఆర్. కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం నిర్లక్ష్యంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. బీసీల సాధికారత కోసం తాము ఆగకుండా ఉద్యమిస్తామని, ప్రజల న్యాయమైన హక్కుల కోసం అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# ఇండియాలోనే కాస్ట్‌లీ డైరెక్టర్..

సినిమా ఇండస్ట్రీ అంటేనే చాలా కాస్ట్‌లీ. హీరోల పారితోషికం దగ్గర నుంచి సినిమా సెట్‌ల వరకు భారీగానే ఖర్చు అవుతుంది. ఇప్పుడు ఈ జాబితాలోకి డైరెక్టర్లు కూడా చేరారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్స్ చాలా మంది భారీ మొత్తంలో పారితోషికాలు తీసుకుంటున్నారు. ఇంకా కొందరైతే సినిమా లాభాల్లో పర్సంటేజీలు కూడా పుచ్చుకుంటున్నారు. ఈ లెక్కన ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ కాస్ట్లీ డైరెక్టర్ ఎవరో తెలుసా. అతడు మన తెలుగు వ్యక్తే. హా.. మీరు ఊహించిన వాళ్లే.. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి. 'బాహుబలి' సిరీస్, 'ఆర్.ఆర్.ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజమౌళి.. ఇప్పుడు దేశంలోనే అత్యధిక పారితోషికం అందుకునే దర్శకుడిగా నిలిచారు. ఒకే సినిమాకు రూ.200 కోట్ల పారితోషికం తీసుకుంటూ, భారతీయ సినిమా రంగంలో ఒక కొత్త రికార్డును సృష్టించారు. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి' భారతీయ సినిమా బాక్సాఫీస్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాశాయి. ఈ చిసినిమాలు త్రాలు దేశీయంగానే కాక, అంతర్జాతీయంగా కూడా భారీ వసూళ్లను రాబట్టాయి. ఆ తర్వాత 'ఆర్.ఆర్.ఆర్' (2022) సినిమాతో రాజమౌళి మరోసారి తన సత్తా చాటారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.1,300 కోట్లకు పైగా వసూలు చేసి, ఆస్కార్ అవార్డును కూడా అందుకుంది. ప్రస్తుతం రాజమౌళి ఒక్కో సినిమాకు రూ.200 కోట్ల పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం. ఇది భారతదేశంలోనే అత్యధిక పారితోషికంగా నిలిచింది. టాలీవుడ్‌తో పాటు, పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తీస్తూ.. రాజమౌళి భారతీయ సినిమా పరిశ్ర మరియు హాలీవుడ్ దర్శకులు సైతం ఆయన్ను ప్రశంసించే స్థాయికి చేరుకున్నారు. రాజమౌళి తరువాత ఇతర దర్శకులైన సందీప్ రెడ్డి వంగా, ప్రశాంత్ నీల్ ఒక్కో సినిమాకు రూ. 90 కోట్లు, రాజ్‌కుమార్ హిరానీ రూ. 80 కోట్లు చార్జ్ చేస్తారని సమాచారం. ప్రస్తుతం రాజమౌళి సూపర్‌స్టార్ మహేష్ బాబుతో ఒక భారీ యాక్షన్ అడ్వెంచర్ సినిమాని రూపొందిస్తున్నారు. ఈ సినిమా మరోసారి రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉంది.

# "స్పిరిట్" మూవీ సాలిడ్ అప్డేట్..

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ "స్పిరిట్" మూవీ నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడని, ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, మరోవైపు రౌడీ మాఫియా డాన్‌గా అభిమానులను అలరించనున్నాడని తాజా సమాచారం. ఇప్పటివరకు ప్రభాస్ "బాహుబలి", "సలార్" వంటి సినిమాలతో తన యాక్షన్ , హీరోయిజం ఇమేజ్‌ను ప్రపంచవ్యాప్తంగా చాటాడు. ఇప్పుడు "స్పిరిట్"లో డ్యూయల్ రోల్‌తో మరోసారి తన సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. ఒక పాత్రలో నిజాయతీ, ధైర్యం, బాధ్యత కలిగిన పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తే, మరో పాత్రలో మాఫియా డాన్‌గా చూపించే రౌడీయిజంతో అభిమానులను థ్రిల్ చేయనున్నాడు. సందీప్ రెడ్డి వంగా మార్క్‌లో ఈ రెండు పాత్రలు ఎలా ఉండబోతున్నాయనేది ఇప్పుడు సినీ ప్రేక్షకుల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# మాల్దీవులకు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్‌కు అరుదైన గుర్తింపు లభించింది. మాల్దీవ్స్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. ఈవిషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్‌ను రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ నియామకంపై కత్రినా ఆనందం వ్యక్తంచేశారు. మాల్దీవుల అందానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "మాల్దీవులు సహజ సౌందర్యాన్ని సూచిస్తాయి. ప్రశాంతంగా ఉండే ప్రదేశం. పర్యాటకులను పెంచేందుకు నావంతు కృషి చేస్తాను. దీనికి అంబాసిడర్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.





# 'కింగ్‌డమ్' రిలీజ్ డేట్ అదేనా..?

విజయ్ దేవరకొండ నటిస్తున్న ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'కింగ్‌డమ్' మూవీ రిలీజ్ మరోసారి వాయిదా పడనుంది. ఈ సినిమా మొదట మే 30న విడుదల కావాల్సి ఉండగా వివిధ కారణాలు వల్ల జులై 4కి వాయిదా వేశారు. అయితే తాజా నివేదికల ప్రకారం, ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. అయితే జులై 4న పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరి హర వీర మల్లు' విడుదలయ్యే అవకాశం ఉండటంతో.. 'కింగ్‌డమ్' బృందం బాక్సాఫీస్ వద్ద ఘర్షణను నివారించేందుకు రిలీజ్‌ను మరో వారం లేదా అంతకంటే ఎక్కువ వాయిదా వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం జులై 25 కొత్త రిలీజ్ డేట్‌గా పరిగణనలో ఉన్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, నిర్మాతలు లేదా విజయ్ దేవరకొండ బృందం నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ దేవరకొండ ఇటీవలి చిత్రాలు 'లైగర్', 'ఖుషి', 'ది ఫ్యామిలీ స్టార్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' అతడి కెరీర్‌లో బలమైన కమ్‌బ్యాక్‌గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సినిమా యాక్షన్, డ్రామా, ఎమోషనల్ అంశాలతో పాటు పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ అధికారిక ప్రకటన కోసం వేచి చూడాల్సిందే. 'కింగ్‌డమ్' విజయ్ దేవరకొండకు బాక్సాఫీస్ వద్ద కొత్త ఊపు తెచ్చిపెడుతుందా? జులై 25న సినిమా థియేటర్లలో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటుందా? అన్నది తెలుసుకోవాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే!

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330